పాతదంపుడుబియ్యం
పాతమ్మరబియ్యంనకు
శ్రీవిజయ రైస్ కంపెనీ
విజయవాడ

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

గురువారం 13-12-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రాజ్ దర్బార్
బత్తీలు
N.K. SUBBIAH SETTY & SONS
"KOKILA BUILDING" BANGALORE-2

చైనాయుద్ధవిరమణకు అవరోధం మనం కల్పించం: నెహ్రూ ప్రకటన

అయినా పెకింగ్‌కు ఏవిధమైన సహాయాలు ఇవ్వలేదని రాజ్యసభలో వివరణ

మన భవిష్యత్ కార్యక్రమం ముందు పరిణామాలనుబట్టి వుంటుందని స్పష్టీకరణ

అక్టోబరు 20 మొదలు డిసెంబరు 10 వరకు లడక్, నీఫాలలో 197 మంది భారతీయుల మృతి: 291 మందికి గాయాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12 :

"చైనా యుద్ధవిరమణ ప్రయత్నాలకు భారతదేశం ప్రతిబంధకం కల్పించదుగాని, ముందు ఏమి జరుగుతుందనే విషయంపై చైనాకు ఎటువంటి హామీలను ఇవ్వజాలదు" అని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో స్పష్టంగా ప్రకటించారు.

"పరిస్థితులమీద, ముందు జరిగే సంఘటనలమీదా ఈ వ్యవహారం అంతా ఆధారపడివుంటుంది" అని కూడా తెలియజేశారు.

[illegible] దక్షిణంగా చైనా సేనలు [illegible] విరమణబడుతున్నట్లు వినవస్తున్నదని నెహ్రూ ఖండించారు. [illegible] పరికరాలని మాకు అందిన [illegible] వాన్నిబట్టి తెలుస్తున్నది [illegible] ఉద్దేశంతో ఆ సేనలు [illegible] ఒకచోట చేరి వుండవచ్చు [illegible] ప్రశ్నకు ఖచ్చితమైన సమా[illegible]

[illegible] లక్షలమంది [illegible] పరిహద్దులలోనికి తరిమి వేయడం [illegible] ఆ సేనలు [illegible] ఉన్నట్టు [illegible] ఇవ్వడం లేదు" అని అన్నారు.

[illegible], పోండిలా ప్రాంతాలనుంచి [illegible] వరకు 9811 మంది చైనీయులు, [illegible] ఉద్యోగులు తిరిగి వచ్చారు. [illegible] ప్రాంతంనుంచి 2 వేలమంది [illegible] తిరిగి వచ్చారు. ఇంకా కొంతమంది తిరిగి రావలసి ఉన్నారు. కాశ్మీర్ [illegible] ఉన్నట్టు కూడా ప్రధానమంత్రి సభకు తెలియజేశారు.

చైనా దౌత్యసూత్రం ప్రతిపాదనలను గురించి మాట్లాడుతూ లోక్‌సభలో ఏమి చెప్పారో, అదే రాజ్యసభలో కూడా ప్రధాని చెప్పారు.

"తటస్థంగా భారతదేశపు వైఖరిని అన్ని విధాలా పటిష్టంచేశాము" అని హామీ ఇచ్చారు.

1959 సెప్టెంబరు 8 కి ముందువున్న పరిస్థితిని నిర్వర్తించడానికి చైనా అంగీకరిస్తే, ఈ వ్యవహారం కొంతమేరకు సరిగా పరిష్కారం కావడానికి అవకాశం ఏర్పడుతుంది అన్నారు.

కొంతమేరకు చైనా [illegible] పరిహద్దులలోనికి తరిమివేయడం [illegible] ఇదికాదని శ్రీ నెహ్రూ వివరించారు.

సభ్యులలోనివొక ప్రశ్నకు సమాధానంగా ఈ పరిహద్దుల సమస్య ఎంత సిద్ధమైనా వ్యాయశాస్త్రీత్యా అందులోని వ్యాయశాస్త్రాలను తేల్చడానికివీలున్నదని, కాశ్మీర్ విషయంలో మాత్రం అటువంటి ఏర్పాటు కుదరదని ఆయన చెప్పారు. కాశ్మీర్ సమస్యలో పరిహద్దుల ప్రమేయం మేరేదు" అన్నారు.

పార్లమెంటు ఆమోదంతో చైనా-భారత్ పరిహద్దు వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం పరిశీలనకు పంపడం సరియైన పద్ధతిఅని, అది ప్రపంచంయొక్క సామరస్యానికి అనుగుణమైన పరిష్కారం కాగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

లేజ్‌పూర్, అస్సాంలలోని పరిస్థితులనుగూర్చి మాట్లాడుతూ "లేజ్‌పూర్‌లో ప్రజలు మహామహోన్నిబ్బరంగా వున్నారు. ఎట్లా చెబితే అట్లా చేస్తున్నారు" అన్నారు.

అక్కడ మన సైన్యంగూడా బాగా వుంది. పటిష్టంగా వుంది అని చెప్పారు.

అస్సాం ప్రభుత్వం సుష్టుగా పని చేస్తున్నదని చెప్పారు.

రాజ్యసభ ఈ సమావేశంశీతకాలపు పరిహద్దుల పరిస్థితినిగూర్చి ఒక ప్రకటన చేస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు: పరిహద్దులలో ముందు ఏమి జరుగుతుంది అన్నది, అక్కడ చైనావారు ముందు ఏమిచేస్తారు అన్నదానిపై ఆధారపడి వుంటుంది. ఇప్పటికీ వారియుద్ధవిరమణకు మనం ప్రతిబంధకం కల్పించడం లేదు. ముందు పంగతిని గూర్చి ఎట్టి హామీని మనం ఇవ్వలేదు. ఇవ్వడములేదు.

కొలంబోలో మేము చేసిన సూచనలు [illegible] ఈ తీరాలకు సంబంధించి [illegible] విషయాన్ని [illegible] అస్యాం. యుద్ధవిరమణ పూర్తిగా తొలగితే దేనాని శాంతియుత మార్గాలను [illegible] మరియు భారతదేశం చేసిన మనవి చాలా ముఖ్యమైనదీ, వాస్తవికమైనది. 1962 సెప్టెంబరు 8 కి ముందువున్న పరిస్థితి ప్రకారం [illegible] కల్పించాలి. శాంతియుతమైన పరిష్కార మార్గాన్వేషణం సమస్యను [illegible] కుదరకపోతే గురాక్రమణ రహితం కావాలి అన్న ప్రధాన సిద్ధాంతం ఆధారంగా ఈ ప్రతిపాదన చేయబడింది. ఇప్పుడు ఏ పరిహద్దు ప్రశ్నేనీ గురించి ఒప్పందం కుదిరితే తప్ప భారతదేశం చైనాల ఆప సంహారాన్ని గురించి అధికారాలను మంత్రిమండలాలు ఆమోదించడాన్ని గురించి పరిశీలిస్తుంది.

ఇప్పుడు యుద్ధ విరమణను గురించి, చైనా సైన్యాల ఉపసంహారాన్ని గురించి శాంతిపద్ధతులను గురించి ఏమి జరిగినా, జరక్కపోయినా, భారతదేశంమాత్రం, ఇక సైన్యాన్ని బలపరుచుకోవడం విషయంలో అప్రమత్తం కావడం అటూవుండదు. సైన్యాన్ని బలపరిచే సన్నాహాలు ఇక నిరంతరం కొనసాగుతూ వుండవలసిందే.

"చైనా తనయుద్ధ విరమణను నవంబరు 21/22 నుంచి అమలు జరుపుతూవస్తుంది. కాని అ జరిగిన ముందటితో జరిగిన చైనాయే ఆ ఏర్పాటును చాలాసార్లు భంగపరిచింది. చైనా సైన్యాలు కొన్ని ఉపసంహరింపబడినా యి. అయితే ఇది ఎంతవరకు సాగుతోందో ఇంకా స్పష్టంగా తెలియడంలేదు. ముఖ్యంగా అగ్రస్థానాలనుండి ఈ సైన్యాలు ఎట్లా కదులుతున్నదీ తెలియరావడంలేదు.

దిబ్రూఘర్, డిసెంబరు 12 : ఈ క్లిష్ట సమయంలో భారతదేశంయావత్తు అస్సాం, నీఫా ప్రజల అండవు ఉన్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య యిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ స్పష్టంచేశారు.

కమ్యూనిస్టు చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనల నిజస్వరూపాన్ని ఘనా అధ్యక్షుడు శ్రీ న్కుమీకు భారత ప్రతినిధులు శ్రీ ఎ. కె. సేన్, శ్రీ ఆర్. కె. నెహ్రూలు వివరించినప్పుడు తీసిన ఈ చిత్రంలో వున్నవారు వరసగా శ్రీయుతులు జె. సి. కాకర్ ఘనాలో భారత హైకమీషనర్, ఎ. కె. సేన్, న్కుమా, ఆర్. కె. నెహ్రూ. —యు. పి. ఐ.

కృష్ణాజలాల పంపిణీపై "1951 ఒప్పందం" ప్రాతిపదిక కాకూడదట

నిజలింగప్ప వాదన: సంజీవరెడ్డి ఆశ్చర్యం; సమస్యలను క్షుణ్ణంగా చర్చించాలని సలహా

బెంగుళూరు, డిసెంబరు 11 :

కృష్ణా-గోదావరి జలాల తగాదా గురించి గుల్జారీలాల్ నందా ప్రకటనచేస్తూ ఆ 1951 వప్పందం అనేది ఏదో హడావిడిగా సరియైన లెఖ్ఖల వివరాలు పరిశీలించకుండా చేసుకున్నట్టిది కనుక ఇప్పుడది విలువ జాలదని నివేదిక స్పష్టం చేస్తున్నదన్నారు. ఇంకా ఇలా ప్రకటించారు.

"1951 వప్పందం అనేదాని విషయంలో మనవైఖరిని సమర్థించడం ఈ నివేదికలోని ఒక యదార్థం. మైసూరు ప్రభుత్వం దీనిని ధృవపరచి యుండలేదు. ఈ కేటాయింపు తమకు అంగీకారం కాదనికూడా చెపుతూవచ్చింది. ఆ పంపిణీ అన్యాయమైనట్టిది. పూర్వం బొంబాయి రాష్ట్రంలో చేరిన ప్రాంతాలకు సరిగా ప్రాతినిధ్యం లభించలేదు."

"ఈ సంఘం ఏడాదిపాటు వివిధ రాష్ట్రాలు తిరిగి, అధికారులతో చర్చించి లెఖ్ఖల వివరాలు సేకరించి తీర్పని నిర్వహించింది. అయినా నదీ జలంకురించి నూటికి నూరుశాతం సరియైన మదింపు ఇవ్వలేదు."

"నిజమయిన లెఖ్ఖలు, వివరాలు అందాలంటే ఇంకా లోతుగా పరిశీలన జరపాలని ఈ సంఘం మేం చెప్పివున్నది. ఇంతకాలం ఇంతపరిశీలన, దర్శనం, సాగించిన పిదప కూడా ఈ మాట అన్నదంటే ఇక ఆ 1951వప్పందం ఎలా నిలుస్తుందిరా? కనుకనే దానిని ప్రాతిపదికగా తీసుకోవడాన్ని కేంద్రాన్ని కోరుతున్నాను."

"పైగా ఇంకో యదార్థం కూడా వెల్లడయింది. అదేమంటే, కృష్ణలో వున్న నీటిని మించిపోయాయి అన్ని రాష్ట్రాలు పేర్కొన్నవి కోర్కెలు! కనుక మరింత నీరు లభించేట్లుయినా చూడాలి, లేదా, రాష్ట్రాల కోర్కెలు కొన్ని కొట్టివేసి న్యాయమయిన పంపిణీ చేయాలి."

"నీరు ఎక్కువగా వదలడానికి ఈ సంఘం కృష్ణా-గోదావరీనదీ కాల్వలను ముడిపెట్టడంలేదని పరిశీలనని సూచించింది. ఆంధ్రలోని కింపనపల్లి రిజర్వాయరు నుంచి కృష్ణ దిగువ ప్రాంతాలకు ఒక పెద్ద కాలువ వేయాలి. ఇది ఒక పరిష్కారం."

"ఇక రాష్ట్రాలు వెల్లడించిన కోర్కెలను కొన్నిటిని తొలిపుచ్చడంలో అందరికీ కలిగే న్యాయమయిన మార్గం రూపొందించాలి. ఈ విషయం మైసూరు ప్రభుత్వం తన జ్ఞప్తుల లోను, ప్రకటనలలోను స్పష్టం చేస్తూనే వచ్చింది. కృష్ణ "లోటు నదిగా" వున్నంతకాలం దాని ఆయకట్టు ప్రదేశాలకు ప్రాంతాలకు దాని నీటిని వినియోగించాలని మన అభిప్రాయం. పొరుగు రాష్ట్రాలలో అనేక ప్రాజక్టులు ఇలా వున్నాయి ఇట్టి పథకాలు మంజూరు కావాలి."

"కృష్ణ ఆయకట్టు నీటిని విద్యుదుత్పత్తికోసం మళ్లించి ఆలీమట్టి సముద్రంలోకి వదిలే పథకాలుకూడా విరమించాలని మైసూరు వాదన. కరవు ప్రాంతాల నాశకు నీరు చాలవంతకాలం, ఈ వాదన సక్రమమయినదే. విద్యుదుత్పత్తి అవసరమే. కాని భూముల పాగుకు అవసరాలు కాని పద్ధతిద్వారానే ఇది జరగాలి. మైసూరులో నే పశ్చిమాన ప్రవహించే వగులవద్ద విద్యుదుత్పత్తి అవకాశాలు బోలెడున్నాయి. అవి వ్యవసాయానికి అడ్డురావు. నదిలోని నీరు బాగా అందేట్టు చూళాక, మైసూరు చెప్పినట్టు రాష్ట్రాల అక్కరమయిన కోర్కెలు తీరేవుచ్చి. ఆ మిగిలిన నీటిని న్యాయమయిన మాత్రం ఆధారంగా పంపిణీ చేయాలి."

"కొన్ని రాష్ట్రాలు చారిత్రక మయిన ఆధారాలతో ముందుగానే నీటి కవకాశాల నిర్మాణం సాగించాయి.

సంజీవరెడ్డి ఆశ్చర్యం

శ్రీ నిజలింగప్ప చేసిన ప్రకటనపట్ల ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు తమ ఆశ్చర్యం వెలిబుచ్చారు. సమస్యను క్షుణ్ణంగా చర్చించి అఖిలభారత ప్రాతిపదికపై వాటిని సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నిరాష్ట్రాలు అంగీకరించే వున్నవని అన్నారు.

మిగ్ విమానాల సప్లయి: రష్యా పెట్టిన షరతులు

రహస్యాలు వెల్లడించడానికి ప్రభుత్వం సైముఖ్యం: రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 :

రష్యా సప్లయిచేస్తున్న ఈ మిగ్ విమానాలు ఏ షరతులపై సరిఫరా చేయబడుతున్నదీ తెలుసుకోవాలని ప్రయత్నించి రాజ్యసభలోని ప్రతిపక్షాల సభ్యులు విఫలులైనారు.

ఈ విమానాలను యుద్ధంలో ఉపయోగించవచ్చా రాదా? రష్యా ఎటువంటి షరతులప్రకారం ఈ విమానాలను సరఫరాచేస్తున్నదీ అని సభ్యులు తెలుసుకోవాలని ప్రయత్నించారు.

రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ రఘురామయ్య ఈ ప్రశ్నలకు సమాధానం అయినే చెప్పారుగాని, అది అడుకు కప్పమ్ము."

శ్రీ బాజ్‌పేయి: ఈ విమానాలను చైనామీద ప్రయోగించరాదని పత్రికలలో వార్తలు వస్తున్నాయి. అది నిజమా?

శ్రీ రఘురామయ్య: రష్యా ఇచ్చే విమానాలు వాడకాన్ని కొట్టి అంగీకారం వల్ల ఒరిగేదేమీలేదని ప్రధాని చెప్పివున్నారు. ఇందులో ముఖ్య విషయం మిగ్ కర్మాగార నిర్మాణం.

అందకుండా, పోకను పొందకుండా వున్నది.

శ్రీ రఘురామయ్య ఇంకా చెప్పారు: రష్యా ఎన్ని విమానాలను సరఫరా చేస్తున్నదో, ఎట్టి సప్లయి చేస్తున్నదో చెప్పడం ప్రజల ప్రతినిధులకు మంచిదికాదు. అదీకాక ఈ విమానాలు అనుకున్నట్లుగా [illegible] కొంతం ఆలస్యంగా సప్లయి

దేశరక్షణకు ఆయుధాలు ఎంత ముఖ్యమో ఫ్యాక్టరీలూ, వ్యవసాయక్షేత్రాలూ అంత ముఖ్యమే!

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

మద్రాస్‌నుండి అకౌంటెంటు జనరల్ ఆఫీసు మార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 12: ఆంధ్రప్రదేశ్ అకౌంటెంటు జనరలు కార్యాలయంలో కొంత భాగమును మద్రాస్ నుండి హైదరాబాద్‌కు మార్చే విషయం భారత ప్రభుత్వము పరిశీలిస్తున్నట్లు నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి వెల్లడించారు.

అంతకుముందు శ్రీ తెన్నేటి విశ్వనాథము ప్రశ్నకు సమాధానముగా అకౌంటెంటు జనరల్ ఆఫీసు (హైదరాబాద్) లో కొంత ఇంకా మద్రాస్‌లో వున్నట్లు ఆర్థికమంత్రి చెప్పారు.

దానిని హైదరాబాద్‌కు మార్చకపోవుటకు ప్రధాన కారణము 400 మంది సిబ్బందికి వసతిసౌకర్యాలు లేకపోవడమేనని అన్నారు. ఈ సందర్భములో రాష్ట్రప్రభుత్వము ఆడిటరు జనరల్‌కు వ్రాసిందని వసతి విషయమే సమస్యగా వున్నట్లు అందువలన మార్పు ప్రతిపాదన అల్లాగే వుండిపోయినట్లు వారు సమాధానమిచ్చినట్లు తెలియజేశారు.

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, కొల్లా విశ్వేశ్వరరావు, పంతా పట్టాభిరామారావు సైకార్యాలయము హైదరాబాదుకు మార్చే విషయమై ప్రభుత్వము ఇంకా ఏమిచర్యలు తీసుకున్నదీ తెలియపరచవలసిందిగా ఆర్థికమంత్రిని అడిగారు.

సమయం 29 న ముఖ్యమంత్రి తమ విషయమై కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయికి ఒకలేఖ వ్రాసినట్లు ఆర్థికమంత్రి చెప్పారు.

శ్రీ వావిలాల: సమాధానము ఏమైనా వచ్చిందా?

ముఖ్యమంత్రి: వచ్చింది. ఈ విషయం పరిశీలనలో వున్నట్లు శ్రీ మొరార్జీ వ్రాశారు.

ఆనుబంధ ప్రశ్నలకు సమాధానము ఇస్తూ ఆఫీసు, సిబ్బందికి కావలసిన వసతిని సమకూర్చుటకు ప్రభుత్వము తప్పకుండా కృషి చేయగలదని అన్నారు.

వ్యవసాయకూలీ సంఘాలు

ఆర్థికమంత్రి శ్రీ కొనుబ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో రాష్ట్రంలో 899 వ్యవసాయకూలీ సంఘాలు వున్నాయనీ, వాటికింద 1,78,434 సభ్యత్వము 52,362 యకరాల భూమివుందని శ్రీ బి. సుబ్బాచారులకు చెప్పారు. ఈ సంఘాల వాటాధనము రు8,48,170 వరకు వుందని అన్నారు.

కాఫీ సాగు

తృతీయప్రణాళికా కాలంలో 560 యకరాలలో కాఫీని పండించదలచినట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ హెచ్. మల్లికార్జున రావుకు తెలియజేశారు. అవాసవోటలను పెంచడములే దన్నారు.

కిరాయి - కొనుగోలు పద్ధతిని ట్రాక్టర్ల సప్లయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1960-61 లో కిరాయి - కొనుగోలు పద్ధతిన 59 మందికి ట్రాక్టర్లను సప్లయి చేసింది. సప్లయిచేసిన పరికరాల విలువ రు 5,02,780 లు. 1961-62 లో రు 2,65,000 లు విలువగల ట్రాక్టర్లను 17 మందికి సరఫరాచేసినట్లు వ్యవసాయ మంత్రి నేడు శాసనసభలో చెప్పారు. ఒక్కొక్క ట్రాక్టరు 50 నుంచి 100 యకరాలకు ఉపయోగిస్తుంది.

తృతీయ ప్రణాళికక్రింద భారత ప్రభుత్వము ఈ రాష్ట్రానికి 16 గిరిజనాభ్యుదయ బ్లాకులను మంజూరు చేసినట్లు ప్రణాళికలమంత్రి డాక్టరు చెన్నారెడ్డి నేడు తెలియజేశారు.

ఇందులో రెండు బ్లాకులు-శ్రీకాకుళంజిల్లా భద్రగిరి, విశాఖపట్నంజిల్లా చింతపల్లి-బ్లాకులు 1961-62 లో ప్రారంభమైనవని, ఈ సంవత్సరము ఏప్రిల్ నుండి మహబూబ్‌నగర్ జిల్లా మన్నూర్ బ్లాక్ చేపట్టబడిందని మంత్రి చెప్పారు.

సమితుల్లోని అభివృద్ధి సహాయకుల స్థితి

శ్రీ సత్యనారాయణరాజు ప్రశ్నకు సమాధానము ఇస్తూ జీతాలు, ప్రమోషన్ విషయంలో సమితుల్లోని ప్రోగ్రెస్ అసిస్టెంట్లు, ఉద్యోగ పరిస్థితులను చక్కబరిచే ప్రతిపాదన వున్నట్లు ప్రణాళికలమంత్రి డా॥ చెన్నారెడ్డి తెలియజేశారు. ప్రోగ్రెస్ అసిస్టెంట్ల జీతమును రు 125-160 లు నుంచి 140-250 కి పెంచాలని, సీనియర్ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోటు అవుటకు అవకాశము కల్పించాలని గజాంకాళా డైరెక్టరు చేసిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయన్నారు.

మెదక్ జిల్లాలో అబ్కారీ బకాయిలు

మద్యనిషేధము మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు శ్రీ కాగా నారెడ్డి ప్రశ్నకు సమాధానము ఇస్తూ మెదక్ జిల్లా నుండి 1962 జూన్ 14 నాటికి వివిధ పద్దులక్రింద (అబ్కారీ, చెట్టుపన్ను, మూలికావాడకం, అపరాధము) రు 76,88,440 లు అబ్కారీ బకాయి వున్నట్టు తెలియజేశారు. ఈ బకాయి వసూలుకు ప్రత్యేక కృషి ప్రారంభమైందని అన్నారు.

సరిహద్దు దాటిపోయేందుకు చైనా దౌత్యసిబ్బంది యత్నం

ఉత్తరప్రదేశ్ విధానసభలో ఆరోపణ

లక్నో, డిసెంబరు 11: భారత పరిహద్దులు దాటటానికి యిటీవల ప్రయత్నించిన చైనాయాభార కార్యాలయోద్యోగుల జట్టును ఒకదానిని, రాష్ట్ర సాయుధపోలీసులు, ఉత్తర పరిహద్దు వగల పోలీసుదళాలు వెనుకకు తరిమివేశాయని శ్రీ కాశీనాథ్ మిశ్రా (సోషలిస్టు) నేడు ఆరోపించారు.

విధానసభలో పాలనా సౌకర్యాలపై మాట్లాడుతూ, యీ బృందం [illegible] కాపలాలో, అలహాబాద్, [illegible] పరిహద్దు దాటజూచింది శ్రీ మిశ్రా చెప్పారు. ఈ చైనీయులబృందం పితోరాఘర్ వరకు నిరాటంకంగా రాగలగటం మన రహస్యపోలీసు సిబ్బంది ఎలాంటి శోచనీయస్థితిలో ఉన్నదీ సూచిస్తున్నదని ఆయన అన్నారు.

మురుగన్ బ్రదర్సు వారి
ప్రజాశక్తి
కథ-మాటలు A.C. శ్రీలోకేశ్వరరావు. సంగీతం పిఠాపురం నాగేశ్వరరావు, దాసుమూర్తి
నిజయ రిలీజ్ పాటలు దాశరథి, ఆరుద్ర, సినిసెట్టి
VANAJA



క్రీడారంగం

అఖిలభారత ఎథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు

అత్యవసర పరిస్థితి దృష్ట్యా రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : అఖిలభారత అంతర ప్రాంతీయ ఎథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించబడియాయి. ఇవి డిసెంబరు 22, 23 లలో ఢిల్లీలో జరగవలసివున్నవి. అనివిశ్వనాథ్ రద్దయినట్లు ఎమెచ్యూర్ ఎథ్లెటిక్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ క్రేమ్ మధుర్ ప్రకటిస్తున్నారు.

తూర్పు పశ్చిమ ప్రాంతాలవారు ఈ పోటీలు పాల్గొనడానికి అశక్తతను ప్రకటించడమే ఇప్పుడు ఇవి రద్దు కావడానికి కారణంగా చేర్కొనబడుతున్నది.

అంతేగాక సైన్యం తొలూకు సభ్యులు దేశంలోని అత్యవసర పరిస్థితి దృష్ట్యా పోటీలలో పాల్గొనలేక పోతున్నారు. పశ్చిమ మండలం (మహారాష్ట్ర, మైసూరు) సభ్యులుగూడా ఇట్టి కారణాన్నే చెప్పి, ఆ పోటీలలో పాల్గొనలేనున్నారు.

దేశంలో వున్న మంచి నడకదారులంతా ఈ రెండు ప్రాంతాలలోనే నివాసమున్నందువల్ల, వారు లేకుండా పోటీలు ఏమిటని, అసలు పోటీలే ఎత్తివేయబడుతున్నాయి.

మద్రాసులో రంజీట్రాఫీ

మద్రాస్, డిసెంబరు 11: మద్రాసు, మైసూరుల మధ్య రంజీట్రాఫీ క్రికెట్ పోటీలు మద్రాసులో కార్పొరేషన్ స్టేడియంలో డిసెంబరు 15 16 17 లలో జరుగుతాయి.

మద్రాసు టీములో క్రిపాల్‌సింగ్ (కెప్టెన్), గోపీనాథ్, మిల్కాసింగ్, వి. వి. కుమార్, పి. కె. బిలియప్ప, ఎం. శ్రీనివాసన్, ఎస్. టి. ఎస్. మణి, బి. ఆర్. మోహన్‌రాయ్, యు. ప్రభాకర్‌రావు, హబీబ్ అహ్మద్, ఎ. ఎస్. కృష్ణస్వామి-12 వ వ్యక్తి-టి. ఎం. మురళీలు వున్నారు.

మైసూరు జట్టులో జి. కనూరి రంగం (కెప్టెన్), ఎస్. కృష్ణమూర్తి, ఎస్. నజారత్, కె. ఆర్. రాజగోపాల్, వి. సుబ్రహ్మణ్యం, కె. వాసుదేవమూర్తి, ఎస్. కృష్ణ, వి. బి. పటేల్, ఐ. ఎ. ఎస్. ప్రసన్న, నజక్ హుస్సేన్ హెచ్. టి. భాస్కర్‌రావు, ఎస్. డి. లక్ష్మీనారాయణన్, కె. రామకృష్ణప్ప, దయానంద్ కౌమల్, పి. శేషమూర్తి వున్నారు.

ఉత్తరమండలం రంజీ ట్రాఫీ

80 పరుగులకు పంజాబ్ అవుట్

న్యూఢిల్లీ, డిసెంబరు 12: ఉత్తర మండలం రంజీట్రాఫీ క్రికెట్ పోటీలలో ఉత్తర పంజాబుజట్టు 80 పరుగులకు పూర్తిగా అవుట్ అయిపోయింది.

ఈ పోటీ ఢిల్లీలో జరుగుతుంది. ఢిల్లీ జట్టు మొదటి ఇన్నింగ్సులో 168 పరుగులు చేసింది.

అట ప్రారంభమైన గంటలోనే ఉత్తర పంజాబు జట్టు ఈ విధంగా వ్యర్థమైంది.

వార్తలు-వ్యాఖ్యలు

విషయంలో సహనం

సంపాదకులకు లాల్ బహదూర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 9: చైనా దురాక్రమణయావలంగా దేశంలో ప్రస్తుతం సృష్టించబడిన పరిస్థితులలో పత్రికాసంపాదకులు వార్తలు-వ్యాఖ్యలు ప్రచురించడంలో చాలా సహనం జాగరూకత ప్రదర్శించాలని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పత్రికలకు విజ్ఞప్తి చేశారు. దేశానికి ఈ వారం ఏడో అత్యవసరమైన పరిస్థితి కాంతికొలపు విషయాలు పాదపద్మాలు పవిత్రరావని స్పష్టం చేశాడు.

అ. భా. సంపాదకుల మహాసభ సాయంకాలం సంఘంలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు:

"ప్రభుత్వాన్ని బలహీనపరచే విధంగా గాని, ప్రజల స్థైర్యం చెడగొట్టేదిగాని, సహించడానికి వీలులేదు. పెద్దమనిషి తరహాలో విమర్శలు, భేదాభిప్రాయాలు కనుబరచవచ్చు. కాని హద్దు మీరితే అది ప్రమాదకరం."

"పారదర్శకత, జాతీయ సన్నాహం గురించి చెప్పబడిన విషయాలు తప్పక అభిప్రాయాన్ని కలిగించివున్నాయి. ఈ భావం కొనసాగితే ప్రజలలో ఉత్సాహం, యుద్ధకృషి, అంతా పన్నగిలిపోతాయి. పత్రికలపై నిర్బంధాలను విధించదలచలేదు. స్వేచ్ఛను అరికట్టే ఉద్దేశమూ లేదు. కాని సహాయకారి కాని కథలు, వార్తలు, అల్లుతూంటే నిరోధించేయోగ్యం ఏర్పడి పరిస్థితులలో వాసివారు, పదవివాగ బాగా సంస్కారం, సద్భావన కలిగి వుంటారు. ప్రజాభిప్రాయం బాగా వృద్ధి చెందింది. కాని ఇక్కడ నిరక్షరాస్యత ఎక్కువ. కనుక పత్రికల బాధ్యతలు అందరికంటె ఎక్కువే."

"ప్రధాని అండగా వుండాలని పదే పదే అంటూంటారు. అయినేమి అంతి బలహీనుడు కాదు. తన సంగతి తాను చూసుకోగల శక్తి వంతుడే."

"తప్పుడు వ్రాతలు వ్రాసే పత్రికలపై చర్యతీసుకోవడంలో ప్రభుత్వానికి తోడ్పడేందుకు ఒక సంఘాన్ని మీరు ఏర్పాటు చేయనున్నందుకు చాలా సంతోషం."

భారత బ్రిగేడియర్ భౌతికదేహం

హాంగ్ కాంగ్, డిసెంబరు 9: భారత-టిబెట్ సరిహద్దులోని డిరాంగ్ జోంగ్, తక్లెంగ్ జోంగ్‌లో ప్రవేశించటంతో తిమకు కనుబడిన భారత బ్రిగేడియర్ శెనాన్ని వెనాకేసలు గతిపెట్టి నట్లు నేడు సమాచారం వార్తా సంస్థ వెల్ డిచేసింది.

జాతీయ రక్షణ నిధికి రాష్ట్రప్రజల విరాళాలు

విరివిగా ధనకనక ధాన్యవస్తు సమర్పణ

దేశరక్షణనిధికి రాష్ట్రమంతటా ప్రజలు నిధికి తమ ముందుకొచ్చి ధనకనకవస్తు రూపేణా విరాళాలు విరివిగా యిస్తున్నారు. ఉపాధ్యాయులు తదితర ఉద్యోగులు ఒకరోజు తమ జీతాలనిస్తే కంబెనీలు సేవచేసేవారు కంబెళ్లు ఇస్తున్నారు. రైతులు వస్త్రం యిస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంతో విరాళాలు సేకరిస్తున్నారు.

నెలకు 49 వేలు విరాళం: గ్రామోద్యోగుల నిర్ణయం

ఎలమంచిలి శ్రీ వారు దురాక్రమణలో లగించబడేవరకు ప్రతి నెలా ప్రతి సభ్యుడూ ఒకరోజు వేతనమును దేశరక్షణనిధికి యివ్వాలని రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గం నిర్ణయించింది. ఈ సంఘం సభ్యులంతా ఒక్కొక్కరోజు జీతం చొప్పున యిస్తే ప్రతినెలా రు 49 వేలు విరాళముగా వసూలు అవుతుంది. చాలామంది గ్రామాధికారులు యీవరకే తమజీతాలలో సగము జీతాలు పూర్తిగాను, వాలంటరీలు ప్రతినెలా రక్షణనిధికి యిచ్చేందుకు నిర్ణయించుకున్నారని గ్రామోద్యోగ సంఘాధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు చెప్పారు. (స్వ. వి.)

రామచంద్రపురం సహకార కేంద్రబ్యాంకు

రామచంద్రపురం తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ రు 2500 లు రక్షణనిధికి విరాళమిచ్చింది. గు 1 లక్షు జాతీయరక్షణ బాండ్లలో పెట్టుబడి పెట్టేందుకు బ్యాంకు యాజమాన్యమందలి తీర్మానించుకున్నది. ప్రతి సమావేశానికి హాజరయినందుకు డైరెక్టరుకు వచ్చే ఫీజులను నిధికి కేటాయించేందుకు నిర్ణయించబడినది. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ బిక్కిని వెంకటరత్నం రు 116 విరాళమిచ్చారు. ప్రతినెలా ఒకరోజు జీతం రక్షణనిధికి యిచ్చేందుకు బ్యాంకు సిబ్బంది నిర్ణయించుకున్నారు.

బ్రిటిష్ ఇండియా పొగాకు కంపెనీచే రు 20 వేలు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు బ్రిటిష్ ఇండియా పొగాకు కంపెనీ నేడు రక్షణ నిధికి రు 20 వేలు విరాళమిచ్చింది. ఇంతవరకు రు 2 లక్షలు సగదు, 615 గ్రాముల బంగారము రక్షణనిధికి విరాళంగా వచ్చింది. జిల్లా ప్రజారక్షణ సంఘం 29 వ తేదీన సమావేశమై రక్షణ నిధి పనులు తదితర యుద్ధకృషి తీవ్రతరం చేసేందుకు తీసుకోవలసిన కార్యక్రమాలను నిర్ణయిస్తుంది. ఈ సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పాల్గొంటారని తెలుస్తోంది. 10 ఏండ్ల బాలుడు తాను దాచుకున్న రు 51 లు రక్షణ నిధికి యిచ్చాడు. గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఉద్యోగుల బృందం రు 156-66 యిచ్చారు. జిల్లా పొగాకు, బోసు వ్యాపారుల సంఘం 10 లక్షల విరాళమిచ్చేందుకు నిశ్చయించుకున్నారు. భద్రాచల ఆలయపు నిధినుండి రు 1001 లు విరాళమిచ్చేందుకు ఆలయ పునర్నిర్మాణ సంఘాధ్యక్షులు శ్రీ కిల్లారు చంద్రమౌళి నిశ్చయించారు.

కానేకల్ ప్రజలచే రు 4 వేలు

కానేకల్, ఇటీవల యిక్కడ జరిగిన బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీకాకు బ్రహ్మానందరెడ్డి కానేకల్ ప్రజలు రు 3932-22 న. పై. 2 బంగారు ఉంగరాలు రక్షణ నిధికి విరాళంగా సమర్పించారు. ఈ మొత్తంలో శ్రీ ఎల్. చిన్నప్పరెడ్డి (ఎం. ఎల్. ఏ) రు 150, ఎల్. రామమోహనరెడ్డి రు 100, గరుడచేరు బొజ్జిరెడ్డి రు 100, గోవిందవాడ గ్రామస్థులు రు 101 సమర్పించారు. మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎల్. పద్మనాభిరెడ్డి, గ్రామపంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. పి. తిమ్మప్ప బంగారు ఉంగరాలను యిచ్చారు.

శ్రీకాకుళం

శ్రీకాకుళం ఇటీవల కలెక్టరు శ్రీ వి. నారాయణరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ అంధవరపు తిమటయ్య (ఎం.ఎల్.ఎ) రు 1116 ఎ. హనుమంతరావు రు 100, శ్రీ చిప్పదప్పారావు రు 116, అబ్దుల్ రసూల్ రు 116, బొంతా క్రిష్ణమూర్తి రు 116, మాటూరు రామారావు, పి. సూర్యనారాయణ (సినిమా ప్రొపైర్టిగ్లు) సినిమా ప్రదర్శనలకు వచ్చిన మొత్తాలు, సత్యనారాయణరావు బంగారు ఉంగరం, రక్షణనిధికి విరాళంగా యిచ్చారు. ధనకనక రక్షదానం చేయడానికి ప్రజలు ముందుకురావాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

చిత్తూరు

చిత్తూరు జిల్లా పరిషత్ బహుళార్థ సాధక పాటశాల విద్యార్థులు రు 700 పనులు చేసి పంపారు. (స్వ. వి.)

గంట్యాడ పంచాయతీ సమితి

విజయనగరం గంట్యాడ పంచాయతీ సమితి యిటీవల సమావేశమై, సమితిప్రాంతంలో 50 పేరు కుంచాల వద్దు గడ్డనిధికి సేకరించుటకు తీర్మానించింది. సమావేశానికి అగ్రాసనాధ్యక్షత వహించిన శ్రీ సూర్యనారాయణరాజు ప్రతినెలా తన గౌరవవేతనం రు 100 రక్షణనిధికి ఇస్తానని ప్రకటించారు. ప్రతినెలా ఒకరోజు జీతం నిధికి యిచ్చేందుకు సమితి సిబ్బంది తీర్మానించుకున్నారు. (స్వ. వి.)

5 ఏళ్ల అమ్మాయిచే బంగారు ఉంగరం

వరంగల్ ఇటీవల యిక్కడ డా. అమరుబ్ షహీద్ అధ్యక్షతన జరిగిన సభలో భూపతి (ప్రభావతి అనే 5 ఏండ్ల అమ్మాయి బంగారు ఉంగరాన్ని రక్షణనిధికి యిచ్చింది. వి. విమలమ్మ, ముక్కపాటి వెంకట నరసమ్మ, చకలం యాదమ్మ చెరొక బంగారు ఉంగరం, బండారు శశిలేఖ, స్వరాజ్యలక్ష్మి, జి. భాస్కరి దేవి, రమణమ్మ తమ ఒకరోజు జీతాలను రక్షణనిధికి యిచ్చారు.

మధిరతాలూకా గ్రామాధికార్లు

ఖమ్మం మధిర తాలూకాలోని 175 గ్రామాల గ్రామాధికార్లు ఆక్టోబరు నెలకు తమకు రావలసిన జీతాలను (మొత్తం రు 8500) రక్షణనిధికి ఇస్తూ ప్రకటించారు. ప్రముఖకాంగ్రెసు కార్యకర్త శ్రీ నూతి అనంతరాములు బంగారు ఉంగరాన్ని రక్షణనిధికిగాను జిల్లా కలెక్టరుకు అందజేశారు. విప్పలమడక గ్రామంపట్టా రు 11లు వసూలు చేసి పంపించడమైనది.

మదనపల్లి

ఈ నగరంలోని ఆఫీసులు ఇతర సంస్థలు రక్షణనిధికిచ్చిన విరాళాలు: సబ్-ట్రెజరీ ఆఫీసు ఉద్యోగులు రు. 28-75 న. పై, సబ్-కలెక్టరు కార్యాలయసిబ్బంది రు 97, జుడీషియల్ సెకండ్ కోర్టు మేజస్ట్రేటు ఆఫీసు రు 26-50, ఫీల్డరస్ ఇన్స్పెక్టరు రు 6, డివిజనల్ పంచాయతీఆఫీసు రు 17-20, జిల్లా మున్సబుకోర్టు రు 133-60, బి. డి. ఓ. ఆఫీసు రు 255-75, [illegible] ఆఫీసు రు 117; ప్రభుత్వ ఆస్పత్రి రు 62, శ్రీ అప్పారావునాయుడు, రు 7, స్త్రీలబ్రదయినింగ్ స్కూలు రు 352-18, మున్సిపల్ హాఫ్ ఎలిమెంటరీస్కూల్ 42, యువజనసంఘం 216, అలోవ్ వరంయు. ఎస్. టి. కానిటోరియం కోసులు కలసి రు. 1015, మునిసిపల్ ఆఫీసు రు 183, సేల్‌ట్యాక్సు రు 92, టెనెంట్ దివ్యజ్ఞాన కళాశాల రు 2001. (స్వ. వి.)

పెద్దనగరం

పరంగల్ పెద్ద పంగం గ్రామంలో శ్రీరామ్ హోమమ్మ అనే 4 ఏండ్ల అమ్మాయి రక్షణనిధి విరాళాలు పనులు చేసేవారిని స్వయంగా పిలిచి, నిధికి ఉక్కుపాత్రనువిరాళంగా యిచ్చింది. దానిని వేలంపాడగా రు 5 లకు అమ్ముడుపోయింది. (స్వ. వి.)

సహకార సంఘాల సభ్యుల వివరాలు

అనకాపల్లి, క్రింది గ్రామాలలో నివసించే సహకార సంఘాల సభ్యులు రక్షణ నిధికి యిచ్చిన విరాళాలు, పరవీంగపల్లి కోఆపరేటివ్ సొసైటీసభ్యులు రు 100; కుక్కిరపల్లి, పేనుగొలు, లాకవరం వేంపాడు, గొడిచెర్ల, కోరుప్రోలు, తిమ్మరాజుపేట సహకార సంఘాల వారు రు 100 ల చొప్పున యిచ్చారు. రాయవరం, నక్కపల్లి, కాశీకోట, తుమ్మపాల సహకార సంఘాల వారు (బ్యాంక్ సంఘం సభ్యులంతా కలిసి) రు 150 ల చొప్పున, వాగులపల్లి, కొండకర్ల సంఘాలవారు రు 200 చొప్పున రక్షణనిధికి విరాళమిచ్చారు.

30 ఉన్నిబ్లాంకెట్లు విరాళం

పర్లాకిమిడి జిల్లా పర్లాకిమిడి కంబలిపేట సహకార ఉత్పత్తి విక్రయసంఘం సభ్యులు, పరిహద్దు పయుద్ధం చేస్తున్న భారతపై సైనికులకుగాను 30 ఉన్ని బ్లాంకెట్లను ప్రధాని నెహ్రూకు పంపారు.

డోన్ కాలూకాలలో

పాణ్యం సీమెంట్స్ అండ్ జనరల్ ఇండస్ట్రీస్ రు 10 వేలు; చేరుంపర్తి బి. పి. శేషారెడ్డి రు 5000, బి. ఆర్. బుగ్గారెడ్డి రు 1000, బి. ఆర్. పి. బుగ్గారెడ్డి రు 1000, బి. ఎస్. నల్లారెడ్డి రు 500, బి. ఎస్. సంజీవరెడ్డి రు 500 రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

కోడూరు

కడపజిల్లా, కోడూరు పంచాయతీ సిబ్బంది ఒకరోజు వేతనాలు రు 28-50, విజ్ఞాన మందిర కార్యాలయ సిబ్బంది ఒకనాటి జీతము రు 18-12 రక్షణ నిధికి పంపారు.

గజపతి నగరం

జాతీయ రక్షణ నిధికి గజపతినగరం ప్రజలు రు 177-88 విరాళంగా యిచ్చారు. శ్రీ కోల్లా అప్పల నరసింహులు అండ్ సన్స్ వారు 10 గ్రాముల బంగారము, శ్రీ కందుల సుబ్బారావు బంగారు ఉంగరము, శ్రీమతి బూరెల అప్పలస్వామి బంగారు ఉంగరాన్ని విరాళంగా యిచ్చారు.

ఎన్. జి. ఓ. లకు 20 వాడకందార్లసహకార సంఘాలు

పథకం తయారు

(స్వకీయ విలేఖరి)

వరంగల్, డిసెంబరు 8: వాడకందారు అధికారులకు 20 వాడకందార్ల సహకార సంఘాలను ప్రారంభించేందుకు సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ ఒక పథకాన్ని రూపొందించారు.

నిన్న జరిగిన ఆంధ్రరాష్ట్ర మిల్లుల కార్మికయూనియన్ సమావేశంలో పారిశ్రామిక కార్మికులకుగాను వాడకందారుల సహకార సంఘాలను నెలకొల్పి వినియోగదారులకేసేందుకు నిర్ణయించబడినది. కార్మిక యూనియన్ 10 సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని కోరింది.

ప్రతి సహకార సంఘంలోనూ 250 మందికి తక్కువ లేకుండా కార్మికులు సభ్యులుగా వుంటారు. ప్రతి సభ్యుడు తన వాటా కింద జమచేసే సహకార సంఘానికి రు 10 లు చెల్లించాలి. ఆంధ్రజాతీయ మిల్లుల యూనియన్ వారు కూడా కార్మికుల చెల్లించిన మొత్తానికి సమానమొత్తము ప్రతి సహకార సంఘానికి తన వాటాగా చెల్లించడమే గాకుండా పెట్టుబడి క్రింద ఒక్కొక్క సంఘానికి రు 1800 లు పెట్టుబడి పెడతుంది.

ప్రజలు రు 177-88 విరాళంగా యిచ్చారు. శ్రీ కోల్లా అప్పల నరసింహులు అండ్ సన్స్ వారు 10 గ్రాముల బంగారము, శ్రీ కందుల సుబ్బారావు బంగారు ఉంగరము, శ్రీమతి బూరెల అప్పలస్వామి బంగారు ఉంగరాన్ని విరాళంగా యిచ్చారు.

పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల విరాళాలు

ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా క్రింపాటశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశరక్షణనిధికి విరాళాలు పంపారు: విరాళాల వివరాలు: పెనుపాడు జిల్లా పరిషత్ స్కూలు బాలబాలికలు రు 41-11, దుగువరి పరిషత్ మిడిల్ స్కూలు రు 52-42, కోటగిరి పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు రు 136, బాలాజీపేట పరిషత్ హైస్కూలు విద్యార్థులు రు 438-75, ప్రొంగనూరు మాధ్యమిక బాలికల పాఠశాల ఉపాధ్యాయినుల ఒకరోజు జీతం, బాలికలచే రు 58-80, పొన్నూరు ఎస్. బి. ఎస్. సంస్కృతి ఉన్నతపాఠశాల [illegible] విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి రు 116 వెంగంపల్లి పరిషత్ మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రు 49-94, గుంటూరు ప్రభుత్వ ట్రైనింగ్ స్కూలు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘం రు 61-50, కాకినాడ పరిషత్ హైయర్ పాఠశాల ఉపాధ్యాయులు ఒకనాటి జీతము రు 118-50, విద్యార్థులు రు 625-50, 6 వ ఫారం విద్యార్థులు రు 116, పట్టణంలో పనులు చేసింది రు 100, పాలూరు పరిషత్ హైస్కూలు విద్యార్థులు సేకరించినది రు 200, కడపజిల్లా చిత్తేవేలి పరిషత్ హైస్కూలు సిబ్బంది రు 54-82, పెదపట్నం పూడి మండల హైయర్ ఎలిమెంటరీ స్కూలు బాలబాలికలు రు. 77; కప్పల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం రు. 315-76; శ్రీకాకుళంజిల్లా రామతీర్థ ప్రభుత్వ ప్రాథమికోపాధ్యాయ సంఘం రు. 140-25; పిఠాపురం కాలేజ్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు రు. 104-50; కొణకంచి పరిషత్ హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు రు. 97-38; రొద్దం పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, బాలబాలికలుకలిసి రు. 65; మోటూరు హైస్కూలు విద్యార్థులు రు. 200-66; పుల్లేటికుర్రు పరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ బంగారు ఉంగరం, విద్యార్థి శ్రీ సూరికుచ్చి సూర్య సుబ్రహ్మణ్యం బంగారు ఉంగరం, విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి రు. 125-88; కావలి బహుళార్థ సాధక పాఠశాల ఉపాధ్యాయులు రు. 810, విద్యార్థులు రు. 1200, ముగ్గురు ఉపాధ్యాయులు 8 ఉంగరాలు.

ప్రాణాలర్పించిన సైనిక కుటుంబాలకు సానుభూతి

నెల్లూరు, నవంబర్ 6: సైనిక రెడ్‌క్రాస్ సంఘం, సేవా సమాజాల వారు యిటీవల జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ అధ్యక్షతన సమావేశమై, పరిహద్దు చైనా దురాక్రమణపరులతో సాహసోపేతంగా పోరాడుతూ దేశరక్షణకై ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలపట్ల తమ సానుభూతిని ప్రకటించారు.

పోరాటంలో గాయపడిన సైనికుల కుటుంబాలకు పూర్తి సహాయం చేస్తామనికూడా రెడ్‌క్రాస్ సంఘంవారు తెలియజేశారు. (స్వ. వి.)

విజయవాడ, నవంబరు 16: కృష్ణాజిల్లా, కంచికచెర్ల పరిషత్ ఉన్నతి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి దేశరక్షణ నిధికి మువ్వన్నెపతాకం విరాళంగా రు 24-12 న. పై. యిచ్చారు. తాడేపల్లి గ్రామస్థులు రు 218-56 న. పై. లు యిచ్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత్ 6.35 కార్యక్రమ వివరణ 6-45 భక్తి గీతాలు 7-15 గాంధీ మార్గము 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగి బహార్ 7.45 నిజాల్ గావి యెల్లప్పజాగావ్; కౌశిక్ 8-15 హిం. వా. 8-30 కోరి శ్రీరామ శెర్మ: వయోలిన్ 9 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమం విజయవాడనుండి రిలే) 1 శ్రీ సంచారీ (హిందీ) 1-30 కిలర్ పి యెల్లప్పజాగావ్ కౌశికెట్ 2 బి బలె 2-10 ఉ. వా. 2-20 బి బలె 2.30 ప్రసార సమాప్తి.

సా॥ 6 సాయిక ప్రకటనలు 6-05 (ప్రాం. వా. 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 గాంధీజీ (ఉర్దూ) 7-30 ప్రకటింపబడును 7-45 కర్ణాటక సంగీత కచేరీ 9-15 ఉ. వా. 9.30 తపాలా బంట్రోతు: నాటిక 9-45 ఆదర్శశాస్త్రి మొహమ్మద్ 10-15 బులీకుతుంబ్ పాబిల్ గావ్ యెల్లప్పజాగావ్: కౌశికెట్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6.30 ఎ బలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ బలె 9-00 ప్రసారసమాప్తి.

(42 02 మీటర్లు)

మ॥ 11.40 ఎ బలె 12-10 షేక్ హుస్సేన్ కౌశికెట్ 12-30 ఎ బలె 1-00 ఎస్. ఎ. సుందరం: వేణువు 1-30 ఎ బలె 2-10 వాతావరణసూచన, ఎస్. ఎ. సుందరం: వేణువు 2 30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ బలె 9-15 సీతారక: వాద్యచిత్రం 9.30 ఎ బలె 9-45 వాహా కృష్ణమూర్తి: వీణ 10.35 ప్రసారప్రసాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-50 [illegible] రు 7-15 గాంధీమార్గ లలితసుమారి: విశేషం 7-35 చుండూరి హైదరాబాద్ వీణ 8-15 [illegible] సమాప్తి.

మ॥ 11.30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం 1-10 టి. ఆర్. సుబ్రహ్మణ్యం 1-30 వాద్యసంగీతం 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 సాయిక ప్రకటనలు 6-05 (ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రకటింపబడును 7-45 సంగీత కచేరీ 9-15 చుండూరి లలితసుమారి: వీణ 9-30 నాటిక (హైదరాబాదునుండి రిలే) 9.45 టి. ఆర్. సుబ్రహ్మణ్యం 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ 6.45 మంగళగానం 6-50 తుది ప్యాడల్ గల 7-0 సుప్రభాత పఠనం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 తి. వా. 7-30 శెయిది తిరిప్పగల్ 7-35 తిరుచ్చిరలె 8.0 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1-0 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-40 హిందీ వా. 1-50 వాతావరణ సూచన, గీతమంజరి 2-0 తి. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తెలుగు) 2-40 విరామ సంగీతం, 2-45 పాఠశాలలకు (తెలుగు) 3-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 వయోలిన్: నిలయ విద్వాంసుడు 5-45 గాంధీ అంజలి 6-0 భజన 6-5 ప్రాంతీయ కెయిదిగల్ 6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 తి. వా. 7.30 శేషరక్షణ: రూపకము (తమిళం) 7-45 టి. ఎస్. త్యాగరాజన్, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయోలిన్ 9-0 వాద్యగోష్ఠి 9-15 కదంబం 9-30 మెలిశై: టి. ఎస్. తంగప్ప 9-45 బ్రెట్ హూడమిన్: రూపకము (తమిళం) 10-0 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస (బి)

(211.8, 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ బలె 7-15 సంగీత బంజరి 7-30 ఎ బలె 8-15 ప్రసార సమాప్తి.

(211.8, 49.80 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 ఎ బలె 1-00 మాదరీ విసిప్పి (తమిళం) 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ బలె 2-40 ప్రసార సమాప్తి.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-0 ఎ బలె 6-15 భక్తి పాటలు, నాటిజ్ జ్ వార్తలు (ఆంగ్లం) 6 25 కార్యక్రమ వివరణ, 6-30 మంగళం రామమూర్తి 7-15 సంగీతమాల 7-30 జడుకోలు [illegible] 7-45 ఎ బలె 9-15 [illegible] 9-30 [illegible] ప్రసారం 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, డిసెంబరు 12: శ్రీ కీర్తిగారు సీతయ్యగుప్త ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1. నువ్వులిచ్చినవి	60/75
2. దొడ్డు బియ్యం	44/46
3. ఆముదాలు బియ్యం	55/58
4. నంబర్: 19 బియ్యం	46.50/53
5. గొట్టి బియ్యం	
6. నెం. 24 బియ్యం	64 65
7. ఎస్. కె. కే. బియ్యం	62 00
8. కుమిలి బియ్యం	58 59
9. కె. 12 బియ్యం	62/00
10. ఫీల్ బియ్యం	59/00
11. తెల్ల జొన్నలు	50/56
12. చప్పి జొన్నలు	38/45
13. పచ్చ జొన్నలు	34/35 25
14. పసుపు	155/168
15. కందులు	52/55
16. ఎర్ర కందులు	47/49
17. పెసలు	43/45.50
18. నువ్వులు	57/64
19. లంకలు	
20. ఆవగలు	42.50/46
21. ఉలవలు	35/36
22. తెల్లము	49/56
23. పిబ్బి	180/280
24. చింతపండు	60/110
25. ఉల్లిగడ్డ	15/35
26. గోధుమలు	60/72
27. ఎర్ర గోధుమలు	
28. కుక్క గోధుమలు	69/70
29. కుసుమలు	56/62
30. నువ్వులు	85/110
31. ఇలాతి ఎలుక: చిన్నవి	65/66
32. ఇలాతి పప్పు పెద్దది	87/8
33. ఆముదాలు	53/5
34. పత్తి గింజలు	38.50/39.50
35. నూనె	16
36. పెద్ద కందిపప్పు	7
37. చిన్న కందిపప్పు	6
38. పెసరపప్పు	8
39. శనగ పప్పు	6
40. పీర శనగ పప్పు	4
41. మినపపప్పు	66
42. లంక పప్పు	4/5
43. ధనియాలు	5/6
44. ఇలాతికాయ	

బంగారు మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 12: నమ్మదాల రామలింగారి వంద్రయ్య వెండి బంగారు వర్తకులు, [illegible]

1. [illegible]	
2. [illegible]	
3. [illegible]	
4. [illegible]	

[illegible]

మద్రాసు, డిసెంబర్ [illegible]

నవ

దేశరక్షణలో ప్రాణాలు అర్పించిన వీరులకు జోహార్లు

చైనా దురాక్రమణ ఖండనకు రాష్ట్ర పరిషత్తులో తీర్మానంపై చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11:— ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్‌వారు ఇవాళ ఉదయం చైనా దురాక్రమణను ఖండిస్తూను, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇందు నిమిత్తము చేస్తున్న రక్షణవ్యవస్థను సమర్థిస్తూను, దేశరక్షణలో అసువులు బాసిన సైనికవీరులకు జోహార్లు అర్పిస్తూను ప్రతిపాదించబడిన తీర్మానముపై చర్చ ప్రారంభించారు. సభ్యులు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత స్థానములో ఆసీనులయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెడుతూ చైనా మితిత్వాన్ని నటిస్తూ బీదతనమునుండి ప్రజలను వుద్ధరించడానికి కృషి చేస్తున్న భారతదేశ దురాక్రమణ జరపడము ఘోరమని అభివర్ణించారు.

"ఈ స్థితిలో ప్రపంచములోని 60 దేశాలు భారతదేశముపై సానుభూతి వెల్లడించినవి. వెంటనే మన అండకు వచ్చి అన్నివిధాలా ఆయుధాలు మొదలైనవి అందించి తోడ్పడిన అమెరికా, బ్రిటన్‌లకు ఇతర ప్రజాస్వామ్య దేశాలైన కెనడా, ఆస్ట్రేలియా మున్నగు దేశాలకు మన ధన్యవాదాలు తెలుపవలసి వున్నది. భారతజాతి యావత్తు దుర్మార్గపు దురాక్రమణను ఎదుర్కొనుటకు జాగృతమైనది. ఈ పరిస్థితులలో అటవిధి వాతావరణ పరులుగా మన ప్రజలు మనము మాత్రమే దూకమన్న శేషుండి. యుద్ధకృషిని బలపరుస్తూ అంటూనే ప్రభుత్వాలు పాలను గంటలకొద్దీ విమర్శించడము కనిపిస్తున్నది. అట్టివారు ఇప్పుడు ఏమి పాటిది? వారు మనకు ఇవ్వడమునప్పు చేయబోయే సాయం అంతిగా కనిపించదు.

ఆంధ్రదేశము శూరతదేశములలో ఒకటి. అందువల్ల కృషిలో ఒకటో రెండో కోట్లు ఇస్తామని ఏమిటి. ఆంధ్రలో వున్న వనరులన్నీ అంతా భారతదేశానికి ఇస్తాము. అప్పుడు వున్న ఆపదను ఏ విధముగా తుడవనేయడము మా ఉద్దేశ్యం కాదు. కార్మికులు, కార్మికులు తిరగబడి ప్రజలు, మేము ఒకటి అంటూ వారంతి వారు అర్థిక వ్యవస్థలను అందరు తోడ్పడాలి.

శ్రీ గోట్టిముట్టి బ్రహ్మయ్య (కాంగ్రెస్) ఏర్పడిన విపత్కర పరిస్థితులలో ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానము ప్రజల భావాలన్నిటి తీర్మానము వ్యక్తపరిచినదని ఉంటుందని నమ్మకం కలదు. ఇప్పుడు మన ప్రజలు ఇవ్వవలసిన ఇవ్వవలసిన ఇవ్వవలసిన

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర బు॥ విదియ 1962సం॥ డిసెంబరు 13 బుధవారం రు॥ తదియ వ॥ 11-28; అర్ద్రి వ॥ 8-59; వర్జ్యం రా॥ 8-52 ల 10-28 రు.

బు॥ తదియ డిసెంబరు 14 శుక్రవారం రు॥ తదియ వ॥ 10-42; పునర్వసు ఉ॥ 8-47; వర్జ్యం సా॥ 4-56 ల 6-36 రు.

ఆంధ్రపత్రిక

ప్రతిశనివారము ముద్రణమవుతున్న
జనతకరి యుప్రియము తన మనముపన కగు దా
ర్యోరుంతు పని సేయుటకిని
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర బు॥ విదియ
గురువారం

వైసూరు వాదన

గుల్జారీ సంఘం నివేదిక దృష్ట్యా కృష్ణా గోదావరి నదీ జలాలకు సంబంధించిన 1951 ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసివేయాలని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మొన్న శాసనసభలో ప్రకటించారు. ఆదినుంచీ ఈ నదీజలాల వివాదంలో మైసూరు ప్రభుత్వం వైఖరిని ఎరిగిన వారెవరికీ శ్రీ నిజలింగప్ప ప్రకటన ఆశ్చర్యం కలిగించదు. ఏదోవిధంగా తమ కనుకూలమైన నివేదిక వచ్చింది గాబట్టి దానిని పట్టుకుని వ్రేలాడటం సహజం.

1951 ఒప్పందం హడావిడిగా, సరియైన పరిశీలన లేకుండా రూపొందించబడినది కనుక రద్దు చేయాలని ఆయన వాదం. [illegible] ప్రముఖ ఖోస్లా అధ్యక్షానన [illegible] సంబంధపడిన సాంకేతిక సంఘం ఎంతో కాలం దర్యాప్తు చేసి [illegible] పద్ధతి రూపొందించిన తరువాత, ఆపద్ధతి ప్రకారం, మైసూరు సహా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుని పుస్తకం గడిచిన తరువాత, ఇవాళ అది హడావిడి పరిశీలనఅనీ, అవకతవకలు ఒప్పందమని అంటే అర్థంలేదు. నదీజలాల [illegible] తాము భిన్నమైన పద్ధతి అనుసరించి నప్పటికీ, గుల్జారీ సంఘం వారు ఇదివరకటి ఖోస్లా సంఘం లెక్కలు తప్పనిగాని సరియైన విధంగా పరిశీలన జరపలేదనిగాని అనలేదు. కృష్ణా జలంలో గొంతెమ్మ కోర్కెలా 48% తమ కెక్కడ సంబంధం లేని గోదావరి జలంలో తగినంత వాటా లభించనంత మాత్రాన 1951 ఒప్పందానికి ఆధారభూతమైన లెఖ్ఖలన్నీ తప్పంటే సరిపోతుందా?

ఇంతకూ గుల్జారీ సంఘానికి 1951 ఒప్పందం గుణదోషాలతో ఏ మాత్రమూ సంబంధం లేదు. కృష్ణా గోదావరినదులలో ఎంత మిగులు నీరున్నదీ తేల్చి చెప్పడానికి కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన సలహా సంఘం వంటిదేగాని నదీజలాల పంపిణీ పద్ధతిపై అవార్డు ఇచ్చే అధికారం దీనికి లేదు. పరస్పర సంప్రదింపుల ద్వారా ఒక ఒప్పందానికి వస్తే తప్ప ఈ సంఘం సిఫార్సులకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఏ రాష్ట్రానికీ లేదు. అయితే ఇది ఇంజనీర్లసంఘం గాబట్టి, నివేదికకు ఇవ్వవలసినంత విలువ ఇచ్చి తుణ్ణంగా పరిశీలించవలసిన అగత్యం ఉన్నది. ఇటీవలే ఈ నివేదిక రాష్ట్రప్రభుత్వాలకు అందింది; ఇంకా వెలుగు చూడలేదు; ఇది [illegible] ఒక జ్ఞప్తి [illegible] ఏలుండదు; ముందు రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం సంప్రదించాలి; తరువాత అంతరాష్ట్రీయ సమావేశం ఏర్పాటు కావాలి; ఇదంతా తాపీగా, సమరస ధోరణిలో జరగాల్సినపని. అంతేగాని, కేంద్రప్రభుత్వం తనకుతానే, 1951 ఒప్పందాన్ని రద్దు చేసివేయాలని గుల్జారీ నివేదిక ఆధారంగా కృష్ణా గోదావరి నదీజలాలను పంచిపెట్టాలని అనడం తొందరపాటే అవుతుంది.

అదీగాక చైనా దండయాత్ర ఫలితంగా దేశమంతటా అసాధారణ పరిస్థితి ఏర్పడిఉన్న ఈ క్లిష్టసమయంలో ఐదు రాష్ట్రాలమధ్య వివాదాస్పదమైన నదీజలాల సమస్యను లేశెత్తించి ఆయా రాష్ట్రాల ప్రజలలో ఆగ్రహావేశాలను రగుల్కొల్పడం మంచిపనేనా? జాతి అంతా ఏకమై ఏ కోన్ముఖంగా శత్రువు నెదుర్కోవలసిన ఈ తరుణంలో రాష్ట్రాలమధ్య ప్రజలమధ్య వైమనస్యాలు రెచ్చగొట్టే ఏపనికీ పాల్పడరాదు. అలా పాల్పడటం దేశరక్షణ కృషికి విఘాతం కల్పించే దేశద్రోహచర్యే అవుతుంటుంది. ఇప్పుడు మన సర్వశక్తులూ స్వాతంత్ర్య రక్షణకు ధారపోయాలి. ఈ మహాక్రతువు నిర్విఘ్నంగా సాగిపోయిన తరువాత నేతతిమ్మా సమస్యలు. అందుకే గుల్జారీ సంఘం నివేదికను వాయిదా వేయడం మంచిదని, అయితే ఆయా రాష్ట్రాలు తృతీయ ప్రణాళికలో చేర్చుకున్న ప్రాజెక్టులను మంజూరు చేయాలని మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సూచించారు. ఇది చాలా ఉత్తమమైన సూచనే అయినా మైసూరు ముఖ్యమంత్రికి నచ్చకపోవడం విచారకరం. గుల్జారీ సంఘం నివేదికను వాయిదా వేసినట్లయితే కృష్ణలోయలోని తమ రైతులు చాలా నష్టపడతారని మైసూరు సంకల్పించుకున్న పెద్ద ప్రాజెక్టులకు కృష్ణలో నీరు లేకుండా అంతా పట్టుకుపోతారని ఆయన భయం వెలిబుచ్చారు. ఇది కేవలం నిరాధారమైన భయం. ఈ అవాంతర పరిస్థితిలో ఏవో కొన్ని అత్యవసరమైన ప్రాజెక్టులు తప్ప-అవైనా తృతీయ ప్రణాళికలో చేర్చినవి—కృష్ణా గోదావరులపై తలపెట్టుకున్న అన్ని ప్రాజెక్టులను ఏ రాష్ట్ర ప్రభుత్వమూ నిర్మించదు. అందుకు తగిన వ్యవధిగాని డబ్బుగాని లభించడం కష్టం. కాబట్టి మైసూరుకుమిగల్చకుండా నీరంతా వినియోగించుకునే ప్రమాదం ఉండదు. ఈలోగా తృతీయ ప్రణాళికలో తాము చేర్చుకున్న ప్రాజెక్టులేమైనా ఉంటే, కేంద్రం మంజూరుపొంది అమలు జరుపుకోడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. కనుక చైనా ప్రమాదం కడతేరే వర్యంతము, గుల్జారీ నివేదిక విషయమై పట్టుబట్టక, ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రజలను సమైక్యంగా ఉంచడమే ప్రస్తుతం ప్రజా ప్రభుత్వాల కర్తవ్యమని శ్రీ నిజలింగప్ప గ్రహించడం మేలు.

ఓరిస్సాలో కాఫీహోటల పెంపకం

భువనేశ్వర్, డిసెంబర్ 10 : కోరాపుట్, కంధమాల్, పుల్‌బనీ జిల్లాలో కాఫీహోటలు పెంచే ప్రాజెక్టుకు సంబంధించి చర్చించే నిమిత్తము కాఫీబోర్డు అధ్యక్షుడు డా. ఎస్. టి. హొక్కన్న నేడు ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్‌తో సమావేశమైనారు.

చైనాతో వివాదం: ప్రపంచ న్యాయస్థానం ప్రసక్తి

పరిష్కార మార్గాలలో ఒకటిగా ఆలోచించదగుననే తమ భావమని నెహ్రూ విశదీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 11 :

చైనాతో సరిహద్దు తగాదాను ప్రపంచ న్యాయస్థానానికి నివేదించటంగురించి నిన్న తాముచేసిన ప్రస్తావనను, ప్రస్తుత పరిస్థితిని పురస్కరించుకొని చేసిన ఒక కొత్త ప్రతిపాదనగా పరిగణించరాదని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటు కాంగ్రెస్‌పక్ష సమావేశంలో చెప్పినట్లు తెలిసింది.

ఆ విషయాన్ని ప్రస్తావించినప్పుడు తమ మనస్సులో వున్నదేమిటో శ్రీ నెహ్రూ ఇట్లా వివరించారట: పరిస్థితి అంతకు పైబడి 7-వ తేదీనాటి పరిస్థితిని తిరిగి ఏర్పరచేందుకు చైనా ఒప్పుకుంటే, మిగిలిన మూడవ ప్రత్యామ్నాయం ప్రపంచన్యాయస్థానానికి నివేదించేవిషయంకూడా పరిశీలించవచ్చును. అంటే పరిష్కారానికి ఇది కూడా ఒక మార్గంతరం కావలదు. అదీ మనపార్లమెంటు ఒప్పుకొంటే నే, కాబట్టి చైనాను సేనేదా కొత్త ప్రతిపాదనను గానీ, మరి దేనిని గానీ చేసే ప్రసక్తే లేదు.

శ్రీ నెహ్రూ ఈ సమావేశంలో ఇంకా ఇలా ప్రస్తావించారు: ఎకాటమిలోనూ చెరిరాదన్న ప్రభుత్వ విధాన సామంజస్యాన్ని వక్కాణించినట్లు తెలిసింది. ఆ విధానం శాంతికాలంలో శ్రేష్ఠమైనదనేకాక, సమర సమయంలో అంతకంటే పటిష్ఠమైనదని కూడా బుజువు అయింది. మనం ఆ విధానాన్నే కొనసాగించటంలోని వివేకాన్ని మనకు సైనికసహాయంచేయటానికి ముందుకువచ్చిన దేశాలు కూడా గ్రహించాయి. సోవియట్‌రష్యా ఈనాడు భారతదేశ స్నేహం కోసం చేతులు జాపుతోందంటే అది ఈ విధానం ఫలితమే. ఆ దేశంలో, మనకుగలసంబంధాలనూ, మనపట్ల వారు చూపుతున్న సద్భావాన్నీ తారుమారుచేసేపని ఏదీ మనం చేయరాదు. మనం ఈ విధానాన్ని వదిలిపెట్టి సైనికకూటాలలో ఒకదానిలో చేరితే, భారతదేశం అన్వాయుధాలుగల దురాక్రమణదేశానికి ప్రతిఘటుల అయిపోయినట్లే. చైనా సామ్రాజ్యలక్షణం ప్రభావాంధ్యాలు బాగుండలేదన్నది అందరికీ తెలిసిందే. మరొక కొంపముప్పు అమెరికాలాంటిది సమాధానకాలాలు పెంపొందినట్లు కూడా కనిపిస్తున్నది. ప్యాకిస్థాన్‌విషయంలో చిరకాల తగవులు [illegible] అభిప్రపంచనమూలు చేసింది. [illegible] ఆదేనమయంలో [illegible] ఆరంభం [illegible] శాంతికి వెనుకముందు చూపుతోన్నారు. యుద్ధం, అందులోనూ మహాయుద్ధం తప్పదనే తన విశ్వాసమే సక్రమమని అనుకూలవుంది" అని శ్రీ నెహ్రూ అన్నారట.

చైనా సేనల ఉనికి మనుకులు

చైనా ఆక్రమించుకొన్న మన ప్రాంతాలలో వారిసేనల ఉనికి మనుకులగురించి కొత్త సమాచారమేమీ తెలియలేదని శ్రీ నెహ్రూ అన్నారట. బోండిలాకు దక్షిణాన గల ప్రాంతానికి అవి చేరినట్లు తెలిసిందనీ, బోండిలా నుంచికూడా వెనక్కి వెళ్ళిపోతున్నట్లూ వినవున్నదనీ, వెనక్కి వెళ్ళి పోవటానికి అవి అక్కడ చేరివుండవచ్చుననీ, లేదా కొలంబో సమావేశ ఫలితంకోసం తలిచివుండ వచ్చుననీ అయన అన్నారట.

చైనావారిని అర్థం చేసుకోవటం చాలాకష్టమనీ వారి మీద చెప్పిన దానికి అనేక అర్థాలు తీయవచ్చుననీ, వారు వేరే ఇంకోఅర్థం చెప్పగలరనీ కూడా శ్రీ నెహ్రూ అన్నారట.

శ్రీ నెహ్రూ ఒకగంట పైచిలుకు సేపు ప్రసంగించారు. ఆయన ఇంకా ఈ విధంగా అన్నట్లు తెల్సింది: పరిక్రమలు పెంపొందించుకొని దేశాన్ని బలిష్ఠం చేసుకోవాలి, ఇతర జిల్లాలనుంచి యంత్రాలు, యంత్రసామగ్రి తెప్పించుకోవాలి.

జనవరి 21 న పార్లమెంటు మళ్ళీ సమావేశమవుతుంది. అయితే వారం పదిరోజులమాత్రమే జరగవచ్చు.

ఈసారి రిపబ్లిక్ దినోత్సవాలలో పౌరులు ఎక్కువగా పాల్గొనేటట్లు చూడటం మంచిది. ఈ ఉత్సవాలలో కలిగించటం అవసరం. యుద్ధం దృష్ట్యా ఏకాగ్రత చేస్తున్నాము. ఆ కార్యక్రమాలలో పాల్గొంటున్నాము అనే భావం వారిలో కలిగేవిధంగా కొనవలసి తీయటం వగైరా పనులు వారికి అప్పగించి, వాటికి గడువుకూడా పెట్టటం బాగుంటుంది. ఇటువంటి వాటిలో సగంపని అయిన ప్రజలు స్వయంగా చేసే అద్భుతంగా వుంటుంది.

తూర్పు పాకిస్తాన్ ప్రజలు అస్సాములోకి అక్రమంగా ప్రవేశించటం అనేది ఆగిపోయింది. ఇప్పుడది సాధ్యంకాదు.

[illegible] పెట్టి, ఉపాధ్యాయులకు ధ్రువీకరించబడింది. 7 పిల్లలకంటూ టాంగ్వీకాలో 33 ఏళ్ళు బడిపంతులికి వారి ప్రధానాధ్యక్షులు సలహానిచ్చారు. కాని అతడు వారివగాటలను విదలుచుకోనేడు. పైగా నూలూ ముల్లె సర్దుకుని మూతవ పథువు, పయోవృద్ధురాలైన తల్లిని తీసుకుని అతడు వెళ్ళిపోయాడు. నలుగురు పైకి తమ జన్మస్థలాన్ని చేరుకున్నారు. వస్త్రాలం చేసుకోగానే శ్రీ జూలియస్ నైరేరి దేశంలోని తొలి రాజకీయపక్షాన్ని ఏర్పాటుచేయటానికి పూనుకున్నారు.

ఆనాటి ఉపాధ్యాయుడు నేటి టాంగ్వీకా అధ్యక్షుడు శ్రీ జూలియస్ నైరేరి. టాంగనీకా 3,40,000 చ. మైళ్ళ వైశాల్యంతల తూర్పు ఆఫ్రికాప్రాంతం. బ్రిటిష్‌పాలన తొలగి ఒక సంవత్సరమయ్యాక డిశంబరు 9-వ తేదీన టాంగనీకా రిపబ్లిక్ అవతరించింది. (1961 వరకు నమిబియాలోని బ్రిటిష్ టాంగనీకాను పరిపాలించింది.)

నవంబరులో శ్రీ నైరేరి అత్యధిక సంఖ్యా బలంతో తమ ఒకేఒక ప్రత్యర్థి, శ్రీ జకేరి ఎంటెంబూను వోడించి టాంగనీకా తొలి అధ్యక్షపీఠాన్ని అలంకరించారు. మొత్తం పడిన వోట్లలో శ్రీ నైరేరికి 98 శాతం వోట్లు లభించాయి. వారికిలభించిన ఈ అత్యధిక సంఖ్యాబలంకూడా ప్రజలమధ్య వారికిగల అపారమైన వలుకుబడిని వారిపట్ల టాంగనీకా ఆఫ్రికా జాతీయ సమాఖ్య (టాను)కు దేశమంతటాగల అధికారాన్ని పూర్తిగా ప్రతిబింబింపజేయలేదు.

తొలి అధ్యక్షుని ఎన్నుకోవటానికి ఏర్పాటు చేయబడిన జాతీయ రిఫరెండంలో వోటుచేసిన వారు 60 శాతంమాత్రమే. ఇందుకు కారణాన్ని వివరిస్తూ తక్కువమంది వోటింగ్ పాల్గొనటానికి కారణం టాను ప్రభుత్వం దాని సిద్ధాంతం ప్రజలకు సంతృప్తికరంగా ఉండటమేనని టాను తెల్పింది.

ఇందులో నిజమెంతో ఉన్నది. కానిచోట్ల శ్రీ నైరేరికి తమపార్టీ యంత్రాంగం లేకపోవటం ప్రభుత్వ సభ్యులకన్నా టాంగనీకాలో ఎక్కువ సలుకుబడి వున్నది. టాంగనీకాలో నివసించే 80,00,000 మంది ఆఫ్రికన్లు వారిని ఇంచుమించు ఆరాధిస్తారు. కానీ ఈ ఏడాది ప్రారంభంలో స్వతంత్ర టాంగనీకా ఆఫ్రికన్ ప్రభుత్వం పాలనవ్యవధి పూర్తి కావటంతో దేశంలో కొన్ని ప్రాంతాలలో ప్రజలలో అసంతృప్తి వెలగోసుకున్నట్లు కనిపెట్టిన మొదటివ్యక్తి వారే. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ సామాన్యుని పరిస్థితులుమీవా ఏమాత్రం మారలేదని ప్రజలు గుర్తించారు.

శ్రీ నైరేరి కొద్దిరోజుల్లోనే తమకు లభించిన ప్రధానమంత్రి పదవికి రాజీనామా యిచ్చి శ్రీ రషీది కవావకు ఆ పదవిని అప్పగించారు. తమ పక్షాన్ని కట్టుబడిపోవటానికి పునర్వ్యవస్థీకరించటానికి పూనుకున్నారు. ఇందుకుగాను వారు టాంగనీకాలోని దూరదూర ప్రాంతాలను కూడా సందర్శించారు. మారుమూల గ్రామాలకుకూడా వెళ్ళి టాంగనీకా ప్రజలు కష్టనష్టాలు తెలుసుకున్నారు.

కొత్తగా అవతరించిన

టాంగనీకా రిపబ్లిక్

—దాని అధ్యక్షుడు నైరేరి

శ్రీ క్లిఫర్డ్ నెల్సీ
[ఎఫ్. ఎన్. ఎస్. విలేఖరి]

పడి పనిచేస్తేనే ఎంతో తక్కువగా ఉన్న తమ జీవన ప్రమాణాలను పెంచే అవకాశం వుంటుందని తమ సందేశాన్ని వినిపించారు. టాంగనీకాలో ఖనిజసంపద తక్కువ. పరిశ్రమలు ఇంచుమించు లేనేలేవని చెప్పాలి. నిరక్షరాస్యుల సంఖ్య హెచ్చు. ఆఫ్రికా రాజ్యాల్లన్నిటిలోకి వెనకబడివున్న రాజ్యం టాంగనీకా. స్వయంగా కష్టపడి పనిచేస్తేనేతప్ప విదేశాల నుండి ఎంతసహాయాన్ని పొందినప్పటికీ ప్రజలు అభివృద్ధి గాంచలేరు.

